'వైఎస్సార్ సంపూర్ణ పోషణ'తో ఆరోగ్యం

- గర్భిణులు, బాలింతలకు పోషక విలువతో కూడిన ఆహారం
- పౌష్టికాహారంతో రోగాలకు చెక్
- అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా పౌష్టికాహారం అందజేత

రొళ్ల: పేదరికంతో సరైన పౌష్టికాహారం లేక అనేక అనారోగ్యాలకు గురవుతున్న గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం మంచి ఫలితాలు ఇస్తోంది. గతంలో ఇచ్చే పప్పు, పాలు, కోడిగుడ్లకు అదనంగా మరో ఆరు రకాల పోషక పదార్థాలను స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల సెంటర్ల నుంచి అందిస్తున్నారు. బాలామృతం పథకం కిట్ ద్వారా 7 నెలల పిల్లల వయస్సు నుంచి మూడేళ్లలోపు చిన్నారులకు నెలకు 2.5 కిలోల చొప్పున పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నారు. ఇందులో విటమిన్-ఏ, విటమిన్-బీ1,2, విటమిన్-సి గుణాలు కలిగి ఉంటాయి. బాలామృతం పథకం కిట్‌తో పాటు ప్రతి నెల 25 గుడ్లు కూడా చిన్నారులకు అందిస్తారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కిట్ ద్వారా..

వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద కిలో రాగిపిండి, కిలో అటుకులు, 250 గ్రాముల వేరుశనగ చిక్కి, కిలో జొన్న పిండి, 250 గ్రాముల బెల్లం, 250 గ్రాముల ఎండు ఖర్జూరం, మూడు కిలోల ఫోర్టిఫైడ్ రైస్, అరకిలో నూనె, అరకిలో పప్పు, ఐదు లీటర్ల పాలు, 25 కోడిగుడ్లు అందజేస్తోంది. గత టీడీపీ ప్రభుత్వం నామమాత్రంగానే పౌష్టికాహారాలు అందించింది. దీంతో చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతలు రక్తహీనత బారిన పడి అనారోగ్యాలకు గురయ్యేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాణ్యతతో కూడిన భోజనం కల్పించడంతో పాటు ప్రతి నెల పౌష్టికాహారాన్ని కూడా అందిస్తున్నారు. దీంతో ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటున్నారని వైద్యులు పేర్కొంటున్నారు.


టీడీ పల్లి అంగన్‌వాడీ సెంటరులో భోజనం చేస్తున్న చిన్నారులు

గుడిబండ, మడకశిర ఐసీడీఎస్ ప్రాజెక్ట్ వారీగా సెంటర్లు, గర్భిణులు, బాలింతల వివరాలు..

క్రమ సంఖ్య	మండలం పేరు	అంగన్‌వాడీ సెంటర్ల సంఖ్య	గర్భిణుల సంఖ్య	బాలింతల సంఖ్య	మొత్తం సంఖ్య
1	రొళ్ల	70	228	241	469
2	అగళి	57	161	218	379
3	మడకశిర	124	532	586	1,118
4	అమరాపురం	82	297	385	682
5	గుడిబండ	87	261	318	579

పౌష్టికాహారం సక్రమంగా అందిస్తున్నారు



అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రతి నెల వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా కిట్‌ను అందిస్తున్నారు. అందులో ఉన్న పోషకాహారాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటున్నా. నెలకు 25 గుడ్లు కూడా ఇస్తున్నారు. సెంటర్లలోనే భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. అనారోగ్యం లేకుండా ఆరోగ్యంగా ఉన్నా.
-జాహ్నవి, గర్భిణి, మల్లినమడుగు గ్రామం, రొళ్ల మండలం

చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నారు



చిన్నారుల్లో ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ఆరోగ్య సిబ్బంది వచ్చి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. మందులు ఉచితంగా ఇచ్చి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. అంగన్‌వాడీ సెంటర్ల నుంచి నాణ్యతతో కూడిన పౌష్టికాహారాలు అందిస్తున్నారు.
-సునీత, బాలింత, బీజీ హళ్లి గ్రామం, రొళ్ల మండలం

పూర్తి స్థాయిలో పౌష్టికాహారం అందిస్తున్నాం



మడకశిర, గుడిబండ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా చిన్నారులకు, గర్భిణులతో పాటు బాలింతలకు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాలు అందించడానికి కృషి చేస్తున్నాం. రెండు ప్రాజెక్టుల పరిధిలో 420 సెంటర్ల ద్వారా 3227 మంది గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషక విలువతో కూడిన కిట్లను కూడా ప్రతి నెల అందిస్తున్నాం. చిన్నారుల ఆరోగ్యం, చదువు పట్ల కార్యకర్తలు శ్రద్ధ వహించే విధంగా వర్కర్లకు అవగాహన కల్పిస్తున్నాం. - నాగమల్లేశ్వరి, ఐసీడీఎస్ సీడీపీఓ, మడకశిర ప్రాజెక్ట్

క్లుప్తంగా

ఎన్నికల్లో సహకారం అందించండి


పట్టుచీరల వ్యాపారులు, ప్రముఖులతో మాట్లాడుతున్న శాంతమ్మ

హిందూపురం: వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి సహకరించాలని హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బోయ శాంతమ్మ విజ్ఞప్తి చేశారు. ముద్దిరెడ్డిపల్లిలో శుక్రవారం రాత్రి ప్రముఖులు, వ్యాపారులతో ఆమె సమావేశమై మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ విజయానికి సహకారం అందజేస్తే భవిష్యత్‌లో ముద్దిరెడ్డి పల్లి సిల్క్ వ్యాపారుల సంక్షేమానికి, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మంచాల నరసింహులు, మంచాల శీనప్ప, సాయితేజా రెసిడెన్సీ శ్రీనివాసులు, నరసింహులు, వ్యాపారవేత్త సురువు రవీంద్రనాథ్ మాట్లాడుతూ తమ సహకారం ఉంటుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు లోకేష్ వాల్మీకి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ జయప్ప, గోవింద్ రెడ్డి పాల్గొన్నారు.

నివాళులర్పించిన టీఎన్ దీపిక, శాంతమ్మ

హిందూపురం: పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌కు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బి.శ్రీనివాసులు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్.దీపిక, పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ వెళ్లి శ్రీనివాసులు భౌతికకాయానికి నివాళులర్పించారు. కౌన్సిలర్ నాగేంద్రమ్మ, మాజీ కౌన్సిలర్ రామమూర్తి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సారథిని ఆశీర్వదించండి


పథకాలను వివరిస్తున్న చరణ్‌రెడ్డి

గోరంట్ల: సంక్షేమ పథకాల సారథి సీఎం జగనన్నను ఆశీర్వదించి మరోమారు సీఎంగా గెలిపించాలని పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ భర్త చరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. పాలసముద్రం గ్రామంలో శనివారం సర్పంచ్ చిన్న గంగప్ప ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ లక్ష్మీనరసప్ప, జెడ్పీటీసీ పాలేజయరాం నాయక్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పోతులరామకృష్టారెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్‌సాహెబ్, జిల్లా స్టీరింగ్ కమిటీ మాజీ సభ్యుడు గంపల వెంకటరమణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఆర్. వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు బూదిలి శ్రీనివాసరెడ్డి, పద్మనాభరెడ్డి, నార్సింపల్లి మాజీ సర్పంచ్ శివారెడ్డి, నాయకులు, సామలపల్లిరాము, గోవిందరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నరసింహమూర్తి, ఈశ్వరప్ప, మోతీనాయక్, దిలీప్‌రెడ్డి, బొమ్మిరెడ్డి, నారాయణరెడ్డి, జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి పూజలు


స్వామివారికి విశేష అలంకరణ

గుడిబండ: మాఘమాసాన్ని పురస్కరించుకొని కొంకల్లు గ్రామంలో ఆంజినేయ స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెండి, బంగారు ఆభరణాలు, పుష్పాలతో అలంకరణ చేసి మహామంగళ హారతి ఇచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

చేతివృత్తుల వారికి పరికరాల అందజేత


పరికరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

పావగడ: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్ లబ్ధిదారులకు సూచించారు. శనివారం ఆయన తన కార్యాలయంలో తుమకూరు జిల్లా పంచాయతీ గ్రామీణ చేతి వృత్తుల పరిశ్రమ విభాగం ఆధ్వర్యంలో చాకలి, నాయీ బ్రాహ్మణ, బేల్దారులకు వారి వృత్తులకు సంబంధించిన పరికరాలు అందించారు. జూనియర్ కళాశాల మైదానంలో పావగడ ప్రీమియర్ లీగ్ సీజన్-04 క్రికెట్ పోటీలను ప్రారంభించారు.

అన్నదానం

లేపాక్షి: లేపాక్షిలోని వీరభద్రస్వామి ఆలయ సమీపంలో అన్నదాన సత్రం నిర్మించి సంవత్సరం పూర్తి కావడంతో శనివారం ప్రథమ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్రంలో అన్నపూర్ణేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్యాటకులు, భక్తులకు అన్నదానం చేశారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా అంబేడ్కర్

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక
- అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ


అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న టీఎన్.దీపిక

హిందూపురం: అంటరానితనం, వివక్షను రూపుమాపడానికి డాక్టర్ అంబేడ్కర్ అలుపెరగని పోరాటం చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని హిందూపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. పట్టణంలోని 2వ వార్డు చౌడేశ్వరీ కాలనీ ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు శనివారం ఆమె భూమిపూజ చేసి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. అంబేడ్కర్ స్ఫూర్తితో సీఎం జగనన్న పాలన అందజేస్తున్నారన్నారు. విజయవాడలోని స్వరాజ్య మైదానంలో అంబేడ్కర్ స్మృతివనం ఏర్పాటు చేశారన్నారు. కౌన్సిలర్లు రామచంద్ర, మల్లికార్జున, నాయకులు మహేష్ గౌడ్, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ ఫారూఖ్, వార్డ్ ఇన్‌చార్జిలు మల్లికాభాను, చాంద్‌బాషా, కవిత, మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి, ఎస్సీ సెల్ కన్వీనర్ అంబేడ్కర్ నవీన్, మహిళా కన్వీనర్ సహేరా బాను, మహేష్, మన్సూర్ ఖాన్, మైనార్టీ విభాగం నాయకులు షాజహాన్, కదిరిష్, శ్రీరాములు, మురళి ,ఇమ్రాన్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

జగనన్నను గెలిపించేందుకు ప్రజలు సిద్ధం


మడకశిరలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఈరలక్కప్ప తదితర నాయకులు


చందకచెర్లలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న సమన్వయకర్త ఈరలక్కప్ప

- చంద్రబాబు మాయ మాటలకు మోసపోవద్దు
- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప

మడకశిర/మడకశిర రూరల్: పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగనన్న ఆధ్వర్యంలోని వైఎస్సార్‌సీపీని వచ్చే ఎన్నికల్లో గెలిపించేందుకు మడకశిర నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప తెలిపారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి ఇంటిపై ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు తప్పుడు హామీలు ఇచ్చి మళ్లీ ప్రజల వద్దకు వస్తున్నారని ఆయన మోసపూరిత మాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. సీఎం జగనన్న పాదయాత్ర సమయంలో, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వందశాతం నెరవేర్చారన్నారు. మరోసారి వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. మడకశిరలో పార్టీ విజయానికి కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు.

మడకశిరరూరల్: చందకచెర్లలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప శనివారం జెండా ఊపి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను తిరిగి సీఎంగా ఎన్నిక చేసుకోవాలని పిలుపునిచ్చారు. అధికారం కోసం చంద్రబాబునాయుడు ప్రజలను మభ్య పెట్టేందుకు మరోసారి ప్రజల వద్దకు వస్తున్నారని, ఆయన మాటలను నమ్మవద్దని సూచించారు. టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్నా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరన్నారు. సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీని గెలిపిస్తాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, రంగేగౌడ్, వాగేష్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు బీఎల్ రామకృష్ణ, నాగరాజుగౌడ్, శాలిని, జెడ్పీటీసీలు సరోజమ్మ, భూతరాజు, కన్వీనర్లు పుట్టకామప్ప, యంజారేగౌడ్, స్టూడియో శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బజ్జప్ప, రొళ్ల మాజీ కన్వీనర్ డాక్టర్ శివప్రసాద్, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, వివిధ కమిటీల సభ్యులు తిమ్మప్ప, జమ్మానిపల్లి మూర్తి, హనుమంతరెడ్డి, మైలారప్ప, నారాయణస్వామి, దేవలానాయక్, నాగభూషణరెడ్డి, బాలకృష్ణారెడ్డి, నరేష్‌రెడ్డి, సత్యనారాయణ, సునీల్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, నర్సేగౌడ్, నటరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే ప్రభుత్వానికి స్టార్ క్యాంపెయినర్లు



పెనుకొండ, సోమందేపల్లిలో జరిగిన సమావేశాల్లో మాట్లాడుతున్న పెనుకొండ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వకర్త, మంత్రి ఉషశ్రీ చరణ్

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- చంద్రబాబు మోసాలను ఎండగట్టండి
- మంత్రి ఉషశ్రీ చరణ్

సోమందేపల్లి/పెనుకొండ రూరల్: ప్రభుత్వానికి ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు అని పెనుకొండ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. పెనుకొండ, సోమందేపల్లిలో శనివారం వైఎస్సార్‌సీపీ శ్రేణులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. వచ్చే రెండు నెలలు కష్టపడి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో టీడీపీ నాయకులు ప్రజాధనాన్ని దోపిడీ చేశారన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని చెప్పి నిరుద్యోగులను మభ్య పెట్టారన్నారు. బంగారు రుణాలు, డ్వాక్రా రుణాలు మాఫీ అని చెప్పిన చంద్రబాబు మహిళలను అప్పుల పాలు చేశారన్నారు. నీరు చెట్టు పథకం ద్వారా నిధులు కొల్లగొట్టారన్నారు. జన్మభూమి కమిటీలు ప్రభుత్వ నిధులు దోచుకున్నాయని మంత్రి ఆరోపించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక జగనన్న పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేశారన్నారు. విద్య, వైద్య రంగాల్లో అనేక సంస్కరణలు అమలు చేశారని, సచివాలయాల ద్వారా ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు తీసుకెళ్లారన్నారు. వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న ఎన్నికలు, ధర్మానికి అధర్మానికి మధ్య జరిగే యుద్ధమని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో చంద్రబాబు పొత్తుల కోసం బీజేపీ పెద్దల కాళ్లు పట్టుకుంటున్నారని ఆరోపించారు. ప్రజలకు కల్లిబొల్లి మాటలు చెప్పి మళ్లీ అధికారంలోకి రావాలని చంద్రబాబు కపటనాటకాలకు తెరతీశారని, ఈ విషయాలను ప్రజలకు వివరించాలన్నారు. హిందూపురం పార్లమెంటు సమన్వయకర్త శాంతమ్మ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగనన్న మహిళా పక్షపాతి అని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. జగనన్న మరోమారు ముఖ్యమంత్రిగా ఎన్నిక కావాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించాలన్నారు. సోమందేపల్లిలో జరిగిన కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, జెడ్పీటీసీ అశోక్, ఎంపీపీ గంగమ్మ, వైస్ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు రఫీక్, సింగిల్ విండో చైర్మన్లు గంగాదేవి, జిలాన్‌ఖాన్, ఆంజినాయక్, రామాంజినేయులు, కిష్టప్ప, సీనియర్ నాయకులు రమాకాంత్ రెడ్డి, కంబాలప్ప, పోలేపల్లి నర్సింహులు, లక్ష్మీ నరసప్ప, ఎల్లారెడ్డి అశ్వర్థమ్మ, జగదీష్ పాల్గొన్నారు. పెనుకొండలో జరిగిన సమావేశంలో హిందూపురం పార్లమెంట్ సమన్వయ కర్త శాంతమ్మ, జెడ్పీటీసీ శ్రీరాములు, సింగిల్ విండో అధ్యక్షుడు ప్రకాశ్ రెడ్డి, నాయకులు రామ్మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు, మండల కన్వీనర్ బాబు, సచివాలయ కన్వీనర్ శ్యాం నాయక్, చంద్రశేఖర్ రెడ్డి, కొండలరాయుడు, శ్రీకాంత్ రెడ్డి, వేములేటి ప్రసాద్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, నాగరాజు, అశ్వర్థ నారాయణ పాల్గొన్నారు.


హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

అర్హులందరికీ పథకాలు అందాలి

సోమందేపల్లి/పెనుకొండ రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ నియోజకవర్గ సమన్వయ కర్త ఉషశ్రీ చరణ్ పిలుపునిచ్చారు. సోమందేపల్లి, పెనుకొండలోని మార్కెట్ యార్డులో వలంటీర్లు, ఉపాధి హామీ సిబ్బంది, యానిమేటర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు వైఎస్సార్ ఆసరా

సోమందేపల్లి: సోమందేపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం వైఎస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీఎం రామాంజినేయులు తెలిపారు. రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీచరణ్ హాజరవుతారని తెలిపారు.

13న 'జగనన్న ఆరోగ్య సురక్ష'

రొళ్ల: దొడ్డేరి సచివాలయ ఆవరణలో ఈనెల 13న ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు 'జగనన్న ఆరోగ్య సురక్ష' కింద వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సర్పంచ్ అనిత, ఎంపీడీఓ క్రిష్టప్ప శనివారం తెలిపారు.

పీవీకి భారతరత్న ఇవ్వడంపై హర్షం

మడకశిర: మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ఇవ్వడం హర్షణీయమని 17వవార్డు కౌన్సిలర్ సుభద్ర,మాజీ ఎంపీటీసీ నాగేంద్ర అన్నారు. దివంగత డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డికి కూడా కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ప్రకటించాలని కోరారు. వైఎస్సార్ తన హయాంలో రైతులు, పేదలకు ఎన్నో కార్యక్రమాలు అమలు చేసి ఆదుకున్నారని తెలిపారు. ఇప్పటికీ తెలుగు ప్రజల గుండెల్లో వైఎస్సార్ ఉన్నారని తెలిపారు. వైఎస్సార్‌కు కూడా భారతరత్న అవార్డు ఇచ్చి గౌరవించాలని వారు కోరారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

అగళి: మండల కేంద్రంలోని బీసీ వసతి గృహంలో శనివారం సరస్వతీ పూజ నిర్వహించారు. సరస్వతీ విగ్రహానికి పూజలు చేసి విద్యార్థులతో సరస్వతీ మంత్రాన్ని పఠింపజేశారు. వార్డెన్ సికింధర్ బాషా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించాలన్నారు.

నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

మడకశిర: నియోజకవర్గంలో ఆదివారం నుంచి ద్వితీయ సంవత్సరం ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈమేరకు ఏర్పాట్లను విద్యాశాఖ అధికారులు పూర్తి చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటలు ఒక బ్యాచ్‌కు, మధ్యాహ్నం 2 నుంచి సాయంకాలం 5 గంటల వరకు మరొక బ్యాచ్‌కు ఈపరీక్షలు జరుగుతాయని అధికారులు తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగుల రక్తదానం


రక్తదానం చేస్తున దృశ్యం

హిందూపురం: రోడ్డుభద్రతా వారోత్సవాల్లో భాగంగా హిందూపురం ఆర్టీసీ డిపోలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. డీఎస్పీ, ఆర్టీసీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అపర్ణ, రెడ్‌క్రాస్ జిల్లా కార్యదర్శి విశ్వనాథ్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు ఆరోగ్యపట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం ఉద్యోగులు రక్తదానం చేశారు. ఎంవీఐ జయశ్రీ, ఆర్టీసీ డీఎం శ్రీకాంత్, ఏఎంటి హంపన్న, ఎంఎఫ్ నిశాంత్, బైసా నిరాంప్రసాద్, రామకృష్ణ, మారెప్ప పాల్గొన్నారు.

పథకాల అమలుపై నేడు సమీక్ష

గోరంట్ల: ప్రభుత్వ పథకాల అమలుపై ఆదివారం స్థానిక రంగమహల్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ మండలంలోని వలంటీర్లు, యానిమేటర్లు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

పరిగి: మండల కేంద్రంలోని జయమంగళి నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం సీజ్ చేసినట్లు ఏఎస్ఐ జయలత తెలిపారు.

చోళమాంబదేవి ఉత్సవాలు ప్రారంభం

అమరాపురం: అమరాపురంలో వెలసిన చోళామాంబదేవి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా వినాయకుడు, ఆంజనేయస్వామివార్లకు పూజలు నిర్వహించారు. ఆదివారం అమ్మవారికి గంగా పూజ నిర్వహించనున్నారు.

ఐసీడీఎస్ పరిరక్షణకు జీవోలు అమలు చేయాలి

హిందూపురం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేందుకు హామీ ఇవ్వడం హర్షణీయమని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ అన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ భవన్‌లో జిల్లా స్థాయి రాజకీయ రెండు రోజుల శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. జెండాను ఆవిష్కరించి పీడీఎఫ్ ఎమ్మెల్సీ శేష్ బాబ్జికి నివాళులర్పించారు. నేతలు మాట్లాడుతూ ఐసీడీఎస్ పరిరక్షణకు జీవోలు అమలు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు మాబున్ని, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జెడ్పీ శ్రీనివాసులు, వెంకటేశ్, సాంబశివ, రమేష్, లక్ష్మీనారాయణ, దిల్షాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రమణ పాల్గొన్నారు.

జపానంద స్వామి సేవలు శ్లాఘనీయం

పావగడ: స్వామి జపానంద సేవలు శ్లాఘనీయమని ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్ కొనియాడారు. స్థానిక స్వామి వివేకానంద గ్రామీణ సంఘటిత ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆయన ఉచిత గడ్డి కేంద్రాన్ని ప్రారంభించారు. మూగజీవాల ఆకలి తీర్చేందుకు జపానంద స్వామి ఉచిత గ్రాస కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం 200 మంది రైతులకు గ్రాసం పంపిణీ చేశారు. సుదేశ్ బాబు, జి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

పెనుకొండ రూరల్: మహదేవపల్లిలో శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానం చేశారు. రోడ్లలో చెత్తా చెదారం తొలగించారు. పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. పీఓ జయప్ప పాల్గొన్నారు.

వీరకేతమ్మ ఉత్సవాలు ప్రారంభం

మడకశిర రూరల్: కల్లుమర్రి సమీపంలో వెలసిన వీరకేతమ్మ ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. అమ్మవారికి కల్యాణోత్సవం, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం నాగదేవత హోమం, చండీయాగం, బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

లక్ష్మీనరసింహ స్వామికి పూజలు

రొళ్ల: మండల కేంద్రంలో వెలసిన లక్ష్మీనరసింహ స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూల విగ్రహాన్ని గంగా జలంతో శుద్ధి చేసి లక్ష్మీదేవి సమేతంగా నరసింహస్వామి విగ్రహానికి వెండి కవచంతో పాటు బంగారు ఆభరణాలు, పూలతో అలంకరించారు.

నేడు పురంలో భారీ బైక్ ర్యాలీ

- 12నుంచి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన


బ్రోచర్లు విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

హిందూపురం: హిందూపురంలోని మేళాపురంలో ఏర్పాటు చేసిన 27అడుగుల ఎత్తైన ఆంజనేయస్వామి ఏకశిల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఈనెల 12 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈమేరకు శనివారం పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ఆదివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంజనేయస్వామి ఆలయం వద్ద ర్యాలీ ప్రారంభమై తెలుగుతల్లి సర్కిల్, పట్టుగూళ్ల మార్కెట్, బైపాస్‌రోడ్డు, రహమత్‌పురం సర్కిల్, శ్రీకంఠపురం వద్ద ఆంజనేయస్వామి, కట్టకాలువ, చిన్నమార్కెట్, సడ్లపల్లి, సూగూరు ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు చేరుకుంటుందన్నారు. అక్కడినుంచి తిరిగి కొత్త మేళాపురం ఆంజనేయస్వామి వద్దకు చేరుకోవడంతో ర్యాలీ ముగుస్తుందన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన...

12న మహాగణపతి, ధ్వజస్తంభ స్థాపన, వివిధ హోమాలు, పూజ కార్యక్రమాలు జరుగుతాయి. 14వ తేదీ తెల్లవారుజామున 5.40 గంటలకు మహాగణపతి, ఆంజనేయస్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రాణప్రతిష్ఠ, నేత్రన్మిలనం, శ్రీరామ హోమం, మహాకుంభాభిషేకం తదితర కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. నారాయణ స్వామి, వెంకటేశులు, ప్రభాకర్, వెంకటేశులు, చౌడేష్, జె.వెంకటేష్, చలపతి, చారుకీర్తి, గంగాధరా, నాగరాజు హిందూ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి కృషి

పరిగి: శ్రీరంగరాజుపల్లి ఎస్సీ కాలనీలో నిర్మించ తలపెట్టనున్న శ్రీరామ ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి ఉషశ్రీ చరణ్ హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి చేయూత ఇవ్వాలని స్థానికులు శనివారం మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. మంత్రి మాట్లాడుతూ తిరుమల తిరుపతి ఆలయ ట్రస్టుకు రెఫర్ చేసి రూ.10 లక్షల మేర ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తానన్నారు.